ముగిసిన గరివిడి 'ఫేకర్' శకం!

- 71 ఏళ్ల చార్రితక పరిశ్రమ ప్రభుత్వ విధానాలతో కనుమరుగు
- మూడు నెలలుగా ఫర్నీచర్, యంత్రాలు తరలింపు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా విజయనగరం జిల్లా గరివిడిలోని ఫేకర్ (ఫెర్రో ఎల్లాయిస్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిశ్రమకు కోలుకోలేని దెబ్బ తగిలింది. దీంతో, 71 ఏళ్ల ఈ చార్రితక పరిశ్రమ కనుమరుగు కానుంది. ఉత్తరాంధ్రలో పరిశ్రమల చర్చకు 'ఫేకర్' గుర్తుకు రాకమానదు. ఫెర్రో ఎల్లాయిస్ ఉత్పత్తిలో దేశంలోనే గుర్తింపు పొందింది. ఈ పరిశ్రమలో ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు, కార్మిక సంక్షేమం, టౌన్‌షిప్ సంస్కృతి తదితర వాటి ద్వారా రోల్ మోడల్‌గా ఉండేది. ఇక్కడి కార్మికులు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర సదుపాయాలు అప్పట్లో పొందేవారు. ఈ పరిశ్రమ చుట్టూనే గరివిడి, శ్రీరాంనగర్, చీపురుపల్లి పరిసర ప్రాంతాల ఆర్థిక వ్యవస్థ తిరిగేది. ఏటా పన్నుల రూపంలో ప్రభుత్వానికి, జిల్లాకు రూ.కోట్ల ఆదాయం సమకూరేది. ఇదంతా ఒకప్పటి మాట. రెండున్నరేళ్ల క్రితం మూతపడిన ఆ పరిశ్రమ తిరిగి తెరవడానికి ప్రభుత్వ విధానాలు సహకరించలేదు. దీంతో, సుమారు మూడు నెలలుగా సంబంధిత యాజమాన్యం ప్లాంట్‌లోని ఫర్నిచర్, యంత్రాలు, ఇతర సామగ్రి విక్రయానికి పెట్టి తరలిస్తోంది. దీంతో, 'ఫేకర్' పారిశ్రామిక చిత్రపటంలో కనుమరుగుకానుంది. గరివిడి ఫేకర్ ఉత్తరాంధ్రలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికింది. 1955 ప్రాంతంలో దీనిని స్థాపించారు. ఇందులో ప్రధానంగా ఫెర్రో మాంగనీస్, సిలికో మాంగనీస్ వంటి ఉత్పత్తులు తయారయ్యేవి. వాటికి ఉక్కు పరిశ్రమలో భారీ డిమాండ్ ఉండేది. కొరియా, జపాన్, ఇటలీ, అమెరికా వంటి దేశాలకు కూడా ఎగుమతులు జరిగేవి. ప్రారంభ దశలో



కంపెనీ సామర్థ్యం పరిమితంగా ఉన్నా తర్వాత క్రమంగా విస్తరించింది. ఫెరో ఎల్లాయిస్‌కు అంతర్జాతీయంగా డిమాండ్ పెరగడంతో గరివిడి యూనిట్ వేగంగా అభివృద్ధి చెందింది. ఒక దశలో వేల సంఖ్యలో కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందేవారు. చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గాల పరిధిలోని వేలాది కుటుంబాలకు ఆశా కిరణంగా ఉండేది. ఈ పరిశ్రమ ఏర్పాటైన కొన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వ కొలువులను వదులుకుని మరి ఇందులో చేరేవారు. పాలకుల విధానాల వల్ల ఈ పరిశ్రమ సంక్షోభాలను ఎదుర్కొంది.

పాలక పార్టీలు, ముఖ్యంగా బిజెపి అధికారంలోకి వచ్చాక, దాదాపు పదిహేనేళ్లుగా సంక్షోభం పెరుగుతూ వచ్చింది. విద్యుత్ ఛార్జీల భారీగా పెరుగుదల, ముడి సరుకు కొరత, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చు తగ్గులు, నిర్వహణ ఖర్చుల పెరుగుదల, ప్రభుత్వ ప్రోత్సాహకాల ఉపసంహరణ, యంత్రాల ఆధునీకరణలో నిర్లక్ష్యం, లాజిస్టిక్స్ వ్యయాలు వంటి కారణాలతో కంపెనీ ఉత్పత్తి క్రమంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. ఫలితంగా తొలుత కొత్త నియామకాలు ఆపేశారు. తర్వాత రిటైర్మెంట్‌ల స్థానంలో నియామకాలు చేయలేదు. ఆ తర్వాత కార్మికుల సంఖ్య కుదింపు, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం వంటి చర్యలు యాజమాన్యం తీసుకుంది. దీంతో, ఉత్పత్తి యూనిట్లు దశలవారీగా నిలిచిపోయాయి. 2023లో వంద శాతం లేఆఫ్ ప్రకటించడంతో నాటి నుంచి కంపెనీ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయి వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. గతంలో అనేకసార్లు లే ఆఫ్ ప్రకటించినప్పటికీ తిరిగి యాజమాన్యం పరిశ్రమను తెరిచింది. ఈసారి కూడా పరిశ్రమ తిరిగి తెరుచుకుంటుందని ఆశించిన ఫేకర్ ఉద్యోగులు, కార్మికులకు చివరకు నిరాశ ఎదురైంది. మళ్లీ తిరిగి తెరుచుకోలేదు. 90 మంది సూపర్ పర్మినెంట్ కార్మికులు, 144 పర్మినెంట్ కార్మికులు, సూపర్వైజర్లకు చెల్లించాల్సిన పిఎఫ్, గ్రాడ్యుటీ వంటివి చెల్లించి వారితో యాజమాన్యం సెటిల్‌మెంట్ చేసుకుంది. కానీ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్, రోజువారీ కార్మికులకు ఎటువంటి న్యాయమూ చేయలేదు. గడిచిన డిఆర్‌సి సమావేశం రోజున జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనితను కార్మికులు ఘెరావ్ చేసి సమస్యను వివరించారు. మంత్రి, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు.

ముమ్మాటికీ బిజెపి పాపమే

గరివిడి ఫేకర్ మూసివేతకు ముమ్మాటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యం, ఉదాసీనతే కారణం. 2023 జులై ఒకటిన కంపెనీ యాజమాన్యం మొదటిసారి ప్లాంట్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. విద్యుత్ ఛార్జీలు భారీగా పెరగడం వల్ల 2023 జూలై 15 నుంచి షట్‌డౌన్ అమలు చేస్తామని తెలిపింది. కానీ, 2023 జూలై 13న ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ప్లాంట్ కొనసాగుతుందని ప్రకటించింది. అప్పటికి తొమ్మిదేళ్ల ముందు నుంచే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా విద్యుత్ ఛార్జీలు మరింత పెంచింది. సొంత గనులు కేటాయించేందుకు ముందుకు రాలేదు. ప్రభుత్వ విధానాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయి. దీనికితోడు ప్రభుత్వ ప్రోత్సాహకాల ఉపసంహరణ వంటి కారణాలతో ఫేకర్ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారడంతో 2023 అక్టోబర్ 31 నుంచి ప్లాంట్ కార్యకలాపాలు నిలిపివేసింది. అదే ఏడాది నవంబర్ 15న వంద శాతం లేఆఫ్ ప్రకటించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం

ఫేకర్ కేవలం ఉత్పత్తి యూనిట్ కాదు. గరివిడి, చీపురుపల్లి, గుర్ల మండలాల ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే వెన్నెముక. అలాంటి పరిశ్రమను ఆధునీకరించి, విద్యుత్ రాయితీలు, ముడి సరుకు భద్రత, పారిశ్రామిక ప్యాకేజీలతో నిలబెట్టాల్సిన సమయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. ఇది పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం.

-టివి రమణ,
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

గిరివిడి ప్రాంతం కళ తప్పింది

ఫేకర్ కార్మికులు, ఉద్యోగుల రాకపోకలతో గరివిడితోపాటు ఆ చుట్టుపక్కల గ్రామాలు ఒకప్పుడు నిత్యం కళకళలాడేవి. స్థానిక దుకాణాలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, గృహ యజమానులు ఇలా అందరి జీవితాలు ఫేకర్ చుట్టూనే తిరిగేవి. శ్రీరాంనగర్ టౌన్‌షిప్ జిల్లాకే రోల్ మోడల్ గా ఉండేది. కానీ, నేడు గిరివిడి, శ్రీరాంనగర్, ఆ చుట్టుపక్కల ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. చిన్న వ్యాపారాలు కుదేలయ్యాయి. ఇళ్ల అద్దెలు పడిపోయాయి.

-అంబల్ల గౌరునాయుడు,
ఫేకర్ ఉద్యోగి, పెనుబర్తి గ్రామం

కుమార్తెకు డిఎన్‌ఎ పరీక్షా?

- తండ్రితీరును తప్పుబట్టిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

కుమార్తెకు ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఆమెకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించాలన్న తండ్రి నిర్ణయాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆస్తిలో కుమార్తెకు వాటా ఇచ్చేందుకు నిరాకరించిన తండ్రి తీరు ఆమోదయోగ్యం కాదని ఆక్షేపించింది. ఆస్తిలో తన వాటా ఇవ్వాలని కుమార్తె కోరగానే ఆమె తన కూతురు కాదని నిరూపించే ప్రయత్నం తండ్రి చేయడాన్ని ఆగ్రహించింది. ఆమెకు తండ్రి డిఎన్ఎ పరీక్ష నిర్వహించాలని కోరలేరని స్పష్టం చేసింది. తన కూతురు కాదని నిరూపించేందుకు ఇతర ఆధారాలు చూపాలే గాని డిఎన్ఎ పరీక్ష చేయాలని కోర్టుకు రావడం తగదని పేర్కొంది. డిఎన్ఎ పరీక్ష వల్ల సమాజంలో పిల్లల ప్రతిష్ట, హోదా దెబ్బతింటుందని హెచ్చరించింది. కుమార్తెకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించేందుకు నిరాకరిస్తూ విజయనగరం కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ తండ్రి నరసయ్యరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తార్లాడ రాజశేఖరరావు తీర్పు చెప్పారు. కోర్టు ఖర్చుల నిమిత్తం పిటిషనర్‌కు రూ.3 వేలు జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని రెండు వారాల్లో జిల్లా న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని పిటిషనర్ నరసయ్యరెడ్డిని దేశించారు.విశాఖపట్నం, భీమునిపట్నంకు చెందిన దింగు కనక మహాలక్ష్మి తనకు తండ్రి ఆస్తిలో వాటా ఇప్పించాలని కోరుతూ విజయనగరం కోర్టులో దావా దాఖలు చేశారు. ఆమె తన కూతురు కాదని తండ్రి నరసయ్యరెడ్డి కింది కోర్టులో వాదించారు. ఆమె తన అన్నయ్యకు జన్మించిందని కూడా కింది కోర్టుకు చెప్పారు. ఆమెకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించాలని కూడా కోరారు. ఈ వాదనను కింది కోర్టు కొట్టి వేస్తూ తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నరసయ్యరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా.. ధర్మాసనం పై విధంగా తీర్పు వెలవరించింది.

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

బెంగళూరు - కడప (మైదుకూరు) - విజయవాడ విభాగం నిర్మాణం - 544G 2వ అదనపు
ప్రకటన
(జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3(E) క్రింద)

బెంగళూరు-విజయవాడ ఆర్థిక కారిడార్ (NH-544G) నిర్మాణ నిమిత్తం భూసేకరణకు సంబంధించి, భూ యజమానులకు లేదా ఆసక్తి గల వ్యక్తులకు 'అవార్డు' (Award) ప్రకటన మరియు పరిహార చెల్లింపు వివరాలు.

బెంగళూరు-విజయవాడ ఆర్థిక కారిడార్ నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించి, జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3A కింద తేది 17-11-2022న జారీ చేయబడిన నోటిఫికేషన్ S.O. సంఖ్య 5352 (E) మరియు సెక్షన్ 3D కింద తేది 22-03-2023న జారీ చేయబడిన నోటిఫికేషన్ S.O. సంఖ్య 1366 (E) లను, భూ యజమానులందరి మరియు ఆసక్తి గల వ్యక్తుల యొక్క ప్రత్యేక దృష్టికి తీసుకురాడమైనది. ఈ నోటిఫికేషన్లు ఈ క్రింది వార్తాపత్రికలలో ప్రచురించబడ్డాయి:

క్ర.సం.	నోటిఫికేషన్	ప్రచురించబడిన వార్తాపత్రికల పేర్లు	వార్తాపత్రిక తేదీ
1	సెక్షన్ 3A	1. ప్రజాశక్తి (తెలుగు) 2. హన్స్ ఇండియా (ఆంగ్లం)	21.11.2022
2	సెక్షన్ 3G	1. ప్రజాశక్తి (తెలుగు) 2. హన్స్ ఇండియా (ఆంగ్లం)	10.06.2023

NH చట్టం, 1956లోని సెక్షన్ 3G కింద, పైన పేర్కొన్న భూమికి సంబంధించి 2వ అదనపు నోటిఫికేషన్ మేరకు, దిగువ తెలిపిన గ్రామాలకు అవార్డు మొత్తాన్ని (Award Amount) ప్రకటించినట్లుగా, తేదీలు 17-06-2023 మరియు 18-06-2023 నాటి ఉత్తర్వుల ద్వారా అధోసంతకకర్త తెలియజేస్తున్నారు.

క్ర.సం.	గ్రామం పేరు	మండలం పేరు	అవార్డు సంఖ్య & తేదీ	వివరాలు: ప్రైవేటు విస్తీర్ణం (ఎకరాలు)	వివరాలు: మొత్తం (₹)
1	పిచ్చపాడు	చాపాడు	14/2023-24 18-06-2023	44.33 (1.29 ఎకరాల ప్రభుత్వ భూమితో సహా)	8,01,80,376/- (ప్రభుత్వ భూమి సర్వే నం. 45-1A లోని బోరు బావికి సంబంధించిన రూ. 2,92,103/- మొత్తపు 100% నష్టపరిహారాన్ని మినహాయించిన తర్వాత)
2	తిప్పలూరు	యెర్రగుంట్ల	17/2023-24 17-06-2023	17.10	4,09,15,088/-
		మొత్తం		61.43	12,10,95,464/-

భూసేకరణ సంస్థ (NHAI), పరిహారానికి సంబంధించిన అవసరమైన మొత్తాన్ని అధోక్షరి (క్రింద సంతకం చేసిన వారి) ఆధీనంలో ఉంచింది.

తదనుగుణంగా, సంబంధిత భూ యజమానులందరికీ/ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, నష్టపరిహార మొత్తాన్ని భూ యజమానులందరికీ అందించడం జరిగింది.

ఇంకా, ఈ క్రింది విషయాలను గమనించవచ్చు:

- తమ బ్యాంకు ఖాతా వివరాలను ఇప్పటికే సమర్పించిన అటువంటి భూ యజమానులందరికీ సంబంధించిన పరిహార మొత్తం, ని+ూ ద్వారా వారి సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతోంది.
- తమ బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించని భూ యజమానులు, వెంటనే అధోక్షరి కార్యాలయంలో ఆ వివరాలను సమర్పించవచ్చు; అట్టి బ్యాంకు ఖాతా వివరాలు అందిన ఒక వారంలోపు సంబంధిత మొత్తం వారి ఖాతాలలో జమ చేయబడుతుంది.
- పరిహార మొత్తాన్ని పొందే అర్హత కలిగిన ఇతర క్లెయిమ్‌దారులు అందరూ, 60 రోజుల వ్యవధిలోపు, ఏదేని పని దినమున ఉదయం 10:00 నుండి సాయంత్రం 06:00 గంటల మధ్య, దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి తమ పరిహార మొత్తాన్ని సేకరించవచ్చు.

పరిహారపు మొత్తం నిర్ణయించబడి, ఈ బహిరంగ ప్రకటన ద్వారా సంబంధిత భూ యజమానులకు లేదా ఆసక్తి గల వ్యక్తులకు సమర్పించబడినందున, ఆ పరిహార మొత్తాన్ని స్వీకరించడంలో ఏవైనా లోపాలు సంభవిస్తే, దానికి సంబంధించిన బాధ్యత పూర్తిగా వారిదేనని; అలాగే, ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి అరవై రోజుల గడువు ముగిసిన వెంటనే, ఆ మొత్తం చెల్లించబడినట్లుగానే పరిగణించబడుతుందని గమనించగలరు.

భూ యజమానులు/ఆసక్తిగల వ్యక్తులు, ఈ పబ్లిక్ నోటీసు జారీ అయిన తేదీ నుండి 15 రోజులలోపు, ఒక దరఖాస్తు, 13 సంవత్సరాల జుజ యొక్క జిరాక్స్ కాపీలతో కూడిన అసలు పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్‌లు, టైటిల్ డీడ్‌లు, అడంగల్, నిర్మాణాల ప్రణాళికలు, పన్ను మదింపు, భూమి వినియోగ పత్రాలు, పన్ను రసీదులు, జిరాక్స్ కాపీతో కూడిన బ్యాంక్ పాస్‌బుక్ (పేరు, చిరునామా, ఖాతా నంబర్ మరియు ×ఖీూజ కోడ్‌తో), పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌లు, భూమికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు/ఆధార్ కార్డు మరియు ఆమోదయోగ్యమైన ఫార్మాట్‌లో నోటరైజ్ చేయబడిన అఫిడవిట్‌తో పాటు, సదరు భూమి స్వాధీనాన్ని కింద సంతకం చేసిన వారికి అప్పగించాలని లేదా అందజేయాలని కోరడమైనది. అలా చేయడంలో విఫలమైతే, 60 రోజుల గడువు ముగిసిన తర్వాత పోలీసుల సహాయంతో సదరు భూమి స్వాధీనం తీసుకోబడుతుంది.

భూసేకరణ సమర్థ అధికారి &
సంయుక్త కలెక్టర్, కడప YSR జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయితీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

నిట్ నెం.05/ఎటిఓ/2026, తేది: 21.05.2026
వై.యస్.ఆర్.కడప జిల్లా పరిధిలో మొత్తం 01 పనికి ఆన్‌లైన్ టెండర్లు పిలువడమైనది. 01 పనికి **అంచనా విలువ:** రూ.75.00 లక్షలు. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కోసం నిర్ణయించిన తేది:27.05.2026, మ.3 గం.ల నుండి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ https://www.tender.apeprocurement.gov.in లో పొందవచ్చును. ఫోన్ నెం.9030201084, 9440105123.

DIPRNo: 20455/CL/ADVT/1/1/2021-22

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
పంచాయతీరాజ్, కడప

ఫారం జి
నూలు వడకడం, నేయడం మరియు రంగులు అద్దే వ్యాపారంలో నిమగ్నమై ఉన్న మెసెర్స్.కల్లం టెక్స్‌టైల్స్ లిమిటెడ్ కోసం, పరిష్కార ప్రణాళికను సమర్పించడానికి ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానం
(ఇన్సాల్వెన్సీ అండ్ బాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 యొక్క 36ఎ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ రుణగ్రస్తుని పేరుతో పాటు పాన్/ సిఐఎన్/ఎల్ఎల్‌పి సం.	కల్లం టెక్స్‌టైల్స్ లిమిటెడ్ CIN: L18100AP1992PLC013860 PAN: AAACK9363M
2.	నమోదిత కార్యాలయం చిరునామా	ఎన్‌హెచ్-5, చౌడవరం, గుంటూరు జిల్లా-522019
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	https://ksml.in/
4.	స్థిర ఆస్తులలో ఎక్కువ భాగం ఉన్న ప్రదేశం యొక్క వివరాలు	మొక్కల స్థానాలు: చౌడవరం, గుంటూరు జిల్లా, స్పిన్నింగ్ యూనిట్. కుంకుపాడు, బాపట్ల జిల్లా - వీవింగ్ మరియు డైయింగ్ యూనిట్. నేలకొండపల్లి, ఖమ్మం జిల్లా - హైడల్ ప్లాంట్.
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల స్థాపిత సామర్థ్యం	నూలు వడికే విభాగం: 59,280 స్పిండిల్స్ మరియు 2,912 రోటర్లు. వస్త్ర నేత విభాగం: 248 మగ్గాలు. మొత్తం 4.00 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 3 జల విద్యుత్ కేంద్రాలు. గిన్నింగ్ విభాగ సామర్థ్యం: సంవత్సరానికి 72,000 బేళ్లు. నూలు వడికే సామర్థ్యం: సంవత్సరానికి 11,040 మెట్రిక్ టన్నులు. రంగుల అద్దకం విభాగం: సంవత్సరానికి 1,100 మెట్రిక్ టన్నులు.
6.	గత ఆర్థిక సంవత్సరంలో అమ్ముడైన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం మరియు విలువ	ఆర్థిక సంవత్సరం 2024-25 - రూ. 256.71 కోట్లు (ఆడిట్ చేసినవి) ఆర్థిక సంవత్సరం 2025-26 - రూ. 235.40 కోట్లు (తాత్కాలికం)
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	సిఐపిఆర్ ప్రవేశ తేది నాటికి 06.04.2026 పూర్తి స్థాయి ఉద్యోగులు - 222/ కార్మికులు (అవసరాన్ని బట్టి) - సుమారు 900
8.	చివరిగా అందుబాటులో ఉన్న రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూల్‌లతో సహా) తో పాటు మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు యుఆర్ఎల్ వద్ద అందుబాటులో ఉన్నాయి :	ఆసక్తి వ్యక్తీకరణకు సంబంధించిన వివరణాత్మక ఆహ్వాన పత్రాన్ని (ప్రక్రియ పత్రం) ఇ మెయిల్ ktl.cirp@gmail.com కు పంపడం ద్వారా పొందవచ్చు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద పరిష్కార దరఖాస్తుదారులకు అర్హత యుఆర్ఎల్‌లో అందుబాటులో ఉంది :	వెబ్‌సైట్ www.ibbi.gov.in లో అందుబాటులో ఉంది లేదా ఇ మెయిల్ ktl.cirp@ gmail.com కు పంపడం ద్వారా కూడా పొందవచ్చు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేది	అసలు చివరి తేది : 23.05.2026 పొడిగించిన చివరి తేది : 30.05.2026
11.	భావి రిసొల్యూషన్ దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది	09.06.2026 లేదా ఇఓఐ స్వీకరణకు చివరి తేది నుండి 10 రోజులలోపు (ఏది ముందు అయితే అది).
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాలు సమర్పించడానికి చివరి తేది	14.06.2026 లేదా కాబోయే పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ చేసిన తేది నుండి 5 రోజులు. (వీటిలో ఏది ముందైతే అది)
13.	భావి రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	24.06.2026 లేదా కాబోయే పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితాపై అభ్యంతరాలను సమర్పించడానికి గల చివరి తేది నుండి 10 రోజులు (వీటిలో ఏది ముందు అయితే అది).
14.	సమాచార మెమోరాండం జారీ చేసిన తేది, మూల్యాంకన మాతృక మరియు పరిష్కార అభ్యర్థన కాబోయే పరిష్కార దరఖాస్తుదారులకు ప్రణాళికలు	29.06.2026 లేదా కాబోయే పరిష్కార దరఖాస్తుదారుల తుది జాబితా జారీ చేసిన తేది నుండి 5 రోజులు. (వీటిలో ఏది ముందు అయితే అది)
15.	పరిష్కార ప్రణాళికలను సమర్పించడానికి చివరి తేది	29.07.2026 లేదా కాబోయే పరిష్కార దరఖాస్తుదారులకు సమాచార మెమోరాండం, మూల్యాంకన మ్యాట్రిక్స్ మరియు ఆర్ఎఫ్ఆర్‌పి జారీ చేసిన తేది నుండి 30 రోజులు. (ఏది ముందు అయితే అది)
16.	ఇఓఐ సమర్పించడానికి ఇ మెయిల్ ఐడి	ktl.cirp@gmail.com
17.	ఎమ్ఎస్ఎమ్ఇ గా రిజిస్ట్రేషన్ స్థితి కార్పొరేట్ రుణగ్రహీత యొక్క వివరాలు	UDYAM-AP-04-0108662 date 01.08.2025

తేది : 26.05.2026
ప్రదేశం : హైదరాబాద్

సం/- రాజేష్ చిలాలె, రిసొల్యూషన్ ప్రొఫెషినల్
కల్లం టెక్స్‌టైల్స్ లిమిటెడ్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
ఎఎఫ్ఎ 31.12.2026 వరకు చెల్లుతుంది
బి-725, వెస్టర్న్ ప్లాజా, ఓయు కాలనీ, హెచ్ఎస్ దర్గా, ఓయు కాలనీ, హైదరాబాద్-500008.

VSF PROJECTS LIMITED

CIN : L05005AP1992PLC014326
Registered Office: Sy No : 782 to 1236, Anakalapatur Village, Chillakuru Mandal, Tirupati District, Andhra Pradesh, India, 524412.
E-mail: vsfprojectsltd91@gmail.com ; Website: https://www.vsfproject.com/ ; Ph: 040-23548694

AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED, MARCH 31, 2026

In compliance with Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Listing Regulations"), the Audited Standalone Financial Results of VSF Projects Limited ("the Company") for the quarter and year ended March 31,2026 ("Financial Results") were reviewed by the Audit Committee and subsequently approved by the Board of Directors of the Company at their respective Meetings held on May 25, 2026. V D P & Co, Chartered Accountants, Statutory Auditors of the Company have issued the Auditors report.

The Financial Results along with the Auditors report are available on the website of Stock Exchanges at www.bseindia.com and also on the Company's webpage https://www.vsfproject.com/.

In compliance with Regulation 47 of the Listing Regulations, we hereby notify that the same can also be accessed by scanning the following Quick Response (QR) code:

Place: Hyderabad
Date: May 25, 2026

for VSF Projects Limited
Sd/-
Bobba Narayana Murthy
Managing Director
(DIN: 00073068)

NILE LIMITED

An ISO 9001 Company

CIN: L27029AP1984PLC004719
Regd. Office: Plot No.38 & 40, APIIC Industrial Park, Gajulamandyam (V), Renigunta (M), Tirupati Dist.-517520, Andhra Pradesh.
Corp. Office: Plot No.24A/A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad-500034, Telangana.
Ph.040-23606641, Fax: 040-23606640 Email : legal@nilelimited.com; website: www.nilelimited.com ;

31 మార్చి, 2026న ముగిసిన త్రైమాసికం మరియు వార్షికం కొరకు స్టాండలోన్ మరియు కన్సోలిడేటెడ్ ఆడిట్ అయిన ఫలితాల ప్రకటన

(రూ.లక్షలలో)

వివరాలు	స్టాండలోన్: ముగిసిన త్రైమాసికం 31.03.2026 ఆడిట్ అయినవి	31.12.2025 ఆడిట్ కానివి	31.03.2025 ఆడిట్ అయినవి	స్టాండలోన్: ముగిసిన వార్షికం 31.03.2026 ఆడిట్ అయినవి	31.03.2025 ఆడిట్ అయినవి	కన్సోలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.03.2026 ఆడిట్ అయినవి	31.12.2025 ఆడిట్ కానివి	31.03.2025 ఆడిట్ అయినవి	కన్సోలిడేటెడ్: ముగిసిన వార్షికం 31.03.2026 ఆడిట్ అయినవి	31.03.2025 ఆడిట్ అయినవి
కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	22,559.94	28,868.26	18,998.18	1,02,977.47	91,930.17	22,977.73	29,142.60	18,998.28	1,04,051.38	91,958.25
కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను ముందు, మినహాయించిన మరియు/లేదా అసాధారణ అంశములు)	1,879.96	2,123.93	1,465.64	8,011.12	5,463.25	1,830.44	2,049.32	1,334.43	7,562.04	5,029.27
పన్ను ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత)	1,879.96	2,123.93	1,465.64	8,011.12	5,463.25	1,830.44	2,049.32	1,334.43	7,562.04	5,029.27
పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత)	1,418.90	1,571.62	1,106.13	5,973.35	4,083.38	1,367.89	1,493.90	970.60	5,513.69	3,634.34
కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి ఇమిడియున్న లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)]	1,116.58	1,568.81	1,067.43	5,662.60	4,044.68	1,197.29	1,465.49	931.90	5,292.97	3,595.64
ఈక్విటీ వాటా మూలధనం	300.19	300.19	300.19	300.19	300.19	300.19	300.19	300.19	300.19	300.19
రిజర్వులు (ఇంతకుమునుపు సంవత్సరం బ్యాలన్స్‌షీట్‌లో చూపించిన పునర్మదింపు రిజర్వులు మినహాయించినవి)	NA	NA	NA	32,186.15	26,673.24	NA	NA	NA	31,299.04	26,143.64
వాటా ప్రకారం ఆదాయాలు (ప్రతిది రూ.10/-) (ఎ) బేసిక్ (రూ.లో)	47.27	52.35	36.85	198.99	136.03	45.57	49.77	32.33	183.67	121.07
(బి) డైల్యూటెడ్ (రూ.లో)	47.27	52.35	36.85	198.99	136.03	45.57	49.77	32.33	183.67	121.07

గమనిక:
(1) సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015, యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో త్రైమాసికం మరియు వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ ఉంది. త్రైమాసికం మరియు వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ బిఎస్ఇ లిమిటెడ్ (స్టాక్ ఎక్స్చేంజ్) వెబ్‌సైట్ (www.bsenindia.com), మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.nilelimited.com) అందుబాటులో ఉంటుంది.
(2) కన్సోలిడేటెడ్ ఆర్థిక ఫలితాలలో పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థలైన "నిర్మల్య ఎక్స్‌ట్రాక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు "నైల్ లై-సైకిల్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు "నైల్ ఓవర్సీస్ ఎంటర్‌ప్రైజ్ ఎఫ్‌జెడ్ఇ" ఫలితాలు ఉన్నాయి.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 25 మే 2026

నైల్ లిమిటెడ్ తరపున
సం/-
రజని కె
కంపెనీ సెక్రటరీ

బహిరంగ ప్రకటన

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై- 400059 [illegible]

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నంబరు	భద్రపరచబడిన ఆస్తి/ఆస్తుల యొక్క ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/నోటీసు తేదీ నాటికి బకాయి	NPA తేదీ
1.	గొవడ్డ శ్రీదేవి (రుణగ్రహీత), [illegible] LHTRU00001327233	ఆంధ్రప్రదేశ్, చిత్తూరు, [illegible] తిరుచానూరు గ్రామ పంచాయితీ, తిరుపతి రూరల్, [illegible] ప్లాట్ నెం. 202, రెండవ అంతస్తు, సర్వే నెం. 448, 1.20 ఎకరాలు లేదా 0.486 హెక్టార్ల మొత్తం 5.44 సెంట్ల [illegible]	13-05-2026 Rs. 25,28,493/-	06-05-2026
2.	వేమూరి శ్రీనివాస్ (రుణగ్రహీత), వేమూరి వెంకట లక్ష్మి (సహ-రుణగ్రహీత), [illegible] NHTRU00000824978	[illegible]	13-05-2026 Rs. 20,31,267.28/-	06-05-2026
3.	కేతినేని రాము (రుణగ్రహీత), కేతినేని వనజ (సహ-రుణగ్రహీత), [illegible] LHTRU00001327984	[illegible]	13-05-2026 Rs. 32,42,965/-	06-05-2026
4.	వసువర్తి గోపీనాథ్ (రుణగ్రహీత), వసువర్తి సిల్క్స్ (సహ-రుణగ్రహీత), [illegible] D No. 11 1 243 U గాంధీ రోడ్, తిరుపతి [illegible] 517501 ఆంధ్రప్రదేశ్, LHTRU00001251087	డి.నెం. 11-1-241,242,243 ఎస్.నెం. 2142 & 2045/2 కొత్త నెం. 11 పాత వార్డు నెం. 12 గాంధీ వీధి [illegible], తాలూకా వసువర్తి సిల్క్స్ అండ్ ఫ్యాషన్స్ షాప్ తిరుపతి, చిత్తూరు జిల్లా-5175501. సరిహద్దులు- ఉత్తరం: ఎం. హనుమాన్ ఆచార్యులు [illegible] వారి ఇల్లు, దక్షిణం: 60 అడుగుల గాంధీ రోడ్డు, తూర్పు: డి.నెం. 244 [illegible], పశ్చిమం: మున్సిపల్ [illegible] లేన్ 5 అడుగుల పాసేజ్.	14-05-2026 Rs. 94,28,903/-	06-05-2026
5.	వసువర్తి గోపీనాథ్ (రుణగ్రహీత), వసువర్తి సిల్క్స్ (సహ-రుణగ్రహీత), [illegible] NHCT00000834020	డి.నెం. 11-1-241,242,243 ఎస్.నెం. 2142 & 2045/2 కొత్త నెం. 11 పాత వార్డు నెం. 12 గాంధీ వీధి [illegible], తాలూకా వసువర్తి సిల్క్స్ అండ్ ఫ్యాషన్స్ షాప్ తిరుపతి, చిత్తూరు జిల్లా-5175501. [illegible]	14-05-2026 Rs. 50,30,924/-	06-05-2026
6.	వసువర్తి గోపీనాథ్ (రుణగ్రహీత), వసువర్తి సిల్క్స్ (సహ-రుణగ్రహీత), [illegible] NHCTT00000834027	డి.నెం. 11-1-241,242,243 ఎస్.నెం. 2142 & 2045/2 కొత్త నెం. 11 పాత వార్డు నెం. 12 గాంధీ వీధి [illegible], తాలూకా వసువర్తి సిల్క్స్ అండ్ ఫ్యాషన్స్ షాప్ తిరుపతి, చిత్తూరు జిల్లా-5175501. [illegible]	14-05-2026 Rs. 71,25,466/-	06-05-2026

[illegible]

తేదీ: మే 26, 2026, ప్రదేశం: తిరుపతి
సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్